నేటి దినపత్రిక

# సూర్య

గురువారం14 డిసెంబర్ 2023 పేజీలు 8

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

## రాష్ట్రంలో నీటిపారుదల ప్రాజెక్టులను విస్మరించిన ప్రభుత్వ



-దశాబ్దకాలంగా దగాపడుతున్న ఆత్మకూరు

-కాలువల్లో పూడికలతీతకు తిలోదకం

-జనసేన ఇన్‌చార్జ్ నలిశెట్టి శ్రీధర్

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో నీటిపారుల ప్రాజెక్టులను ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని, దశాబ్దకాలంగా సాగ్నునీటి అంశంలో ఆత్మకూరు నియోజకవర్గం దగాకు గ్నురవుతుందని, కాలువల్లో పూడికలు తీయడం, జమ్ము తొలగించడంకు తిలోదకాలిచ్చారని ఆత్మకూరు నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ నలిశెట్టి శ్రీధర్ తీవ్రంగా ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ఆయన బుధవారం తమ పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆత్మకూరు చెరువుకు సోమశిల జలాలను అందించే ఏటిఏస్‌చానల్‌ను బి.చిరువెళ్ళ, గొల్లపల్లి, నారంపేట, నాగ్నులపాడు తదితర గ్రామాల వద్ద పరిశీలించారు. కాలువలో ఉన్న పూడికలు, నిండుగా పెరిగిన జమ్మును పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కాలువను పాలకులు, అధికారులు నిర్లక్ష్యం చేసినందున ఇటీవల తుఫాన్ ప్రభావంతో ఆత్మకూరు చెరువుకు సమృద్ధిగా నీరు చేరలేదన్నారు. కాలువ సక్రమంగా ఉంటే ఈపాటికి చెరువు నీటితో నిండిఉండేదని శ్రీధర్ పేర్కొన్నారు. కాలువలో జమ్ము అధికంగా పెరిగినందున బొగ్గేరు ఉధృతంగా ప్రవహించినా చెరువుకు

మిగతా 2లో

## నేటి నుండి ఇంధన పొదుపు వారోత్సవాలు

**నెల్లూరు మేజర్ న్యూస్** నేటి నుండి ఈ నెల 20వ తేదీ వరకు జరగనున్న ఇంధన పొదుపు వారోత్సవాలను విజయవంతం చేయాలని ఎపిఎస్పిడిసిఎల్ ఎస్ఇ వి.విజయన్ కోరారు. బుధవారం స్థానిక విద్యుత్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే కాలంలో విద్యుత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఇంధన పొదుపు చర్యల ఆవశ్యకతను వారోత్సవాల ద్వారా అవగాహన కల్పించనున్నామన్నారు. విద్యుత్ వినియోగదారులు విద్యుత్ పొదుపు చర్యలు పాటించడం ద్వారా పరోక్షంగా ఎక్కువ విద్యుత్ పారిశ్రామిక, వ్యవసాయ రంగాలకు అందుబాటులో ఉండి తద్వారా ఉత్పత్తి పెరిగి రాష్ట్రం త్వరితగతిన అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రస్తుతం వినియోగదారులు వినియోగిస్తున్న ఉపకరణాల స్థానంలో నాణ్యమైన విద్యుత్ తక్కువగా ఉపయోగించుకునే 5 నక్షత్రం కలిగిన విద్యుత్ ఉపకరణాలు వినియోగించడం ద్వారా విద్యుత్ ఆదా అవుతుందన్నారు. విద్యుత్ ఆదా ఎలా చేయాలి, తీసుకోవాల్సిన చర్యల గురించి



వారోత్సవాల్లో భాగంగా ప్రతి రోజు వివిధ రూపాల్లో అవగాహన కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ పాల్గొన్నారు.

## సీఎం జగన్ ను పుష్పగుచ్ఛములతో స్వాగతం పలికిన ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య



**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్**తిరుపతి నగరంలో శ్రీ సిటీ ఎండి రవి సన్నారెడ్డి కుమార్తె వివాహ రిసెప్షన్ లో పాల్గొనేందుకు రేణిగుంట విమానాశ్రయానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైఎస్. జగన్మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి సాదర స్వాగతం పలికిన సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య . ఈ సందర్భంగా సీఎం జగన్ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య తో మాట్లాడుతూ ఏం సంజీవ్ అన్న నియోజకవర్గ పరిస్థితులు ఎలా ఉన్నాయి. అందరితో మమేకమై కలిసికట్టుగా రానున్న ఎన్నికలలో ఘన విజయం సాధించే దిశలో మీరు అందరూ పరుగులు తీయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నట్లు సమాచారం.

## సీఎం జగన్ మోహన్ రెడ్డిని కలిసిన నియోజకవర్గ నాయకులు



**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్** తిరుపతి నగరంలో శ్రీ సిటీ ఎండీ రవి సన్నారెడ్డి కుమార్తె వివాహ రిసెప్షన్ లో పాల్గొనేందుకుహారేణిగుంట విమానాశ్రయానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైఎస్. జగన్మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి సాదర స్వాగతం పలికిన సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య ,ఎన్.డీ.సీ.సీ.బీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి , నాయుడుపేట మండల జె సి ఎస్ కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రమణ్యం రెడ్డి , రాష్ట్ర నాటక అకాడమీ కార్పొరేషన్ డైరెక్టర్ కలత్తూరు శేఖర్ రెడ్డి .

## సీఎం జగన్ మోహన్ రెడ్డిని కలిసిన తంబి రెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి.



**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్** తిరుపతి నగరంలో శ్రీ సిటీ ఎండి రవి సన్నారెడ్డి కుమార్తె వివాహ రిసెప్షన్ లో పాల్గొనేందుకు రేణిగుంట విమానాశ్రయానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైఎస్. జగన్మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి సాదర స్వాగతం పలికిన నాయుడుపేట మండల జె సి ఎస్ కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రమణ్యం రెడ్డి . విమానాశ్రయంలో సులూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య తో కలిసి ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డిని కలవడం జరిగింది. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డితో తంబి రెడ్డి సుబ్రహ్మణ్య రెడ్డి మాట్లాడుతూ 2024లో జరగబోవు ఎన్నికలలో విజయం సాధించే వరకు మేము శ్రమిస్తామని తప్పకుండా విజయం సాధిస్తామని ఆయన తెలియజేశారు.

## సత్యన్న బాగున్నావా అంటూ జగన్ పిలుపు



**పెళ్లకూరు మేజర్ న్యూస్ :**సత్యన్న బాగున్నావా అంటూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ మెహన్ రెడ్డి నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి ని ఆత్మీయంగా పలకరించారు.తిరుపతి పట్టణంలోని తాజ్ హెూటల్ నందు శ్రీ సిటీ ఎండి రవి సన్నారెడ్డి కుమార్తె వివాహ రిసెప్షన్ వేడుకల్లో పాల్గొనడానికి సియం జగన్ ముఖ్య అతిధులుగా వస్తున్న సందర్బంగా రేణిగుంట విమానాశ్రయంలో ఎన్ డి సి సి బి చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి సియం జగన్ మోహన్ రెడ్డి కి పుష్పగుచ్చం అందించి అపూర్వ స్వాగతం పలికారు.ఈ మేరకు సియం జగన్ తన రెండు చేతులను పట్టుకొని అన్న సత్యన్న బాగున్నావా అంటూ ఆత్మీయంగా పలకరించారు. అనంతరం కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి నియోజకవర్గంలో ముచ్చటగా మూడో సారి వైసీపీ జెండాను రెపరెపలాడించే విధంగా నా వంతు కృషి చేస్తానని సియం కు గట్టి హామీ ఇచ్చారు.

సూర్య
గురువారం14 డిసెంబర్2023

# అంగన్వాడి కార్మికుల సమస్యలను పరిష్కరించాలి.



## సిఐటియు నాయకుల డిమాండ్.

**నాయుడుపేట (మేజర్ న్యూస్):**తిరుపతి జిల్లా నాయుడుపేట అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) సమ్మె సందర్భంగా నాయుడుపేటలోని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు చాపల వెంకటేశ్వర్లు సమ్మె శిబిరాన్ని సందర్శించి అంగన్వాడీ టీచర్లకు సంఘీభావాన్ని ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కార్మికులు న్యాయ సమ్మతమైన కోరికలు అడుగుతున్నారని వీటిని పరిష్కరించడంలో రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఆయన ఆరోపించారు.

వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు పాదయాత్ర సందర్భంగా అంగన్ వాడి కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని తెలంగాణ రాష్ట్రం కంటే అధికంగా వెయ్యి రూపాయలు చెల్లిస్తామని ఆనాడు హామీలు ఇచ్చి నేడు అధికారంలోకి వచ్చి 4 ఏళ్ళు పూర్తయినా హామీలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తూ ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు కనీస వేతనం 26000 వేల రూపాయలు ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం సమాన పనికి సమాన వేతనం గ్రాడ్యుటి ఇవ్వాలని స్పష్టమైన ఆదేశాలు ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు తీర్పును కూడా గౌరవించడం లేదని తెలిపారు. ఫేస్ యాప్ పేరుతో అంగన్వాడీ కార్యకర్తలపై పనిభారం మానసికంగా వేధింపులు అధికంగా ఉన్నాయని తక్షణం ఫేస్ యాప్ లను తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం సిఐటియు నేత శివకవి ముకుంద, మాట్లాడుతూ కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు ఇవ్వాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని,డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ఉద్యమాన్ని తీవ్ర స్థాయికి తీసుకెళ్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ప్రాజెక్టు శ్యామలమ్మ, మహిళ నేత చంద్రకళ, కార్యకర్తలు సిహెచ్ మేరీ, నాగ రత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వివాహ నలుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే మేకపాటి



**చేజర్ల, మేజర్ న్యూస్:** చేజర్ల మండలం బోడిపాడు వైఎస్సార్సీపీ నాయకులు బోయళ్ల మాలకొండారెడ్డి కుమార్తె ప్రజ్వల రెడ్డి వివాహ నలుగు కార్యక్రమానికి బుధవారం హాజరై నూతన వధువును ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ఆశీర్వదించారు.బోడిపాడు గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డిని బోయళ్ల మాలకొండారెడ్డి దంపతులు సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు తూమాటి విజయభాస్కర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులతో కలసి నూతన వధువను ఆశీర్వదించి కుటుంబసభ్యులకు శుభాభినందనలు తెలిపారు.

# నాగబాబుతో జనసేన నేతలు భేటీ.



**నెల్లూరు మేజర్ న్యూస్:**ఈనెల 16 , 17 తారీకులో నెల్లూరు నగరంలో జరగబోయే నెల్లూరు జిల్లా జనసేన పార్టీ సమీక్ష సమావేశాలకు నాగబాబు హాజరు కానున్నారు. బుధవారం నాడు జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబును మంగళగిరి కార్యాలయం నందు జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు చెన్నారెడ్డి మనుక్రాంత్ , నెల్లూరు నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్ బాబు కలిసి కార్యక్రమం గురించి చర్చించటం జరిగింది . ఆహ్వానాన్ని మన్నించి జిల్లా కి విచ్చేస్తున నాగబాబు కి ధన్యవాదాలు తెలియచేసారు.

# టీడీపీ ప్రతి అడుగు ప్రజల వైపు



## - బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ విస్తృతస్థాయి సమీక్ష

## - డివిజన్ వైస్ ప్రెసిడెంట్ లతో దిశానిర్దేశం చేసిన మాజీ మంత్రి నారాయణ.

**నెల్లూరు మేజర్ న్యూస్:**ప్రజాసంక్షేమమే ధ్యేయంగా, వారి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, 2024 ఎన్నికల్లో టీడీపీ విజయమే నినాదంగా ప్రతి అడుగు ప్రజల వైపు పయనించాలని మాజీ మంత్రి పొంగూరు నారాయణ పిలుపునిచ్చారు. బుధవారం నెల్లూరు నారాయణ మెడికల్ కాలేజి క్యాంపు కార్యాలయంలో పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్తో కలిసి ఆయన నగర నియోజకవర్గ పరిధిలోని 28 డివిజన్ల వైస్ ప్రెసిడెంట్ లతో పలు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ ప్రధానంగా బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ, టీడీపీ మ్యానిఫెస్టో, సూపర్ సిక్స్ పథకాలను వారికి క్షుణ్ణంగా వివరించారు. వీటన్నింటిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని వారికి దిశానిర్దేశం చేశారు. నగర నియోజకవర్గ పరిధిలోని 28 డివిజన్లలో ఎక్కడ ఏ సమస్య ఉన్న టీడీపీ ఆధ్వర్యంలో అక్కడికక్కడే పరిష్కరించేలా క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టాలని సూచించారు. ఏ సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకునిరావాలన్నారు. ప్రజాసంక్షేమమే ధ్యేయంగా ప్రతి టీడీపీ కార్యకర్త పని చేయాలని తెలియజేశారు. ప్రధానంగా బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీపై ప్రజల్లో విస్తృతంగా చర్చించాలని సూచించారు. ప్రజాధరణతో 2024లో తెలుగుదేశంపార్టీని గెలిపించుకుని చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు ప్రతి ఒక్క టీడీపీ శ్రేణులు అవిశ్రామంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రంలో నీటిపారుదల ప్రాజెక్టులను విస్మరించిన ప్రభుత్వం

అధికంగా నీరు చేరలేదని ఆయన పేర్కొన్నారు. ఈకాలువలో వెంటనే జమ్ము తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. రైఫేరియన్రైట్స్ పేరంతో జిల్లాలోని మెట్టప్రాంత నియోజకవర్గమైన ఆత్మకూరుకు సాగునీటి విషయంలో జరుగుతున్న అన్యాయాన్ని అడ్డుకోవాలని, సోమశిల జలాలను ఆత్మకూరు చెరువుకు వెంటనే విడుదల చేయాలని కూడా ఆయన డిమాండ్ చేశారు. రైపేరియన్రైట్స్ అంటే నీటి లభ్యత తక్కువగా ఉన్నసమయంలో నదీపరివాహకప్రాంతంలో ముందుగా సాగులోకి వచ్చిన ఆయకట్టుకు సాగునీటిని అందించడంలో ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉందని శ్రీధర్ వెల్లడించారు. పెన్నానది పరివాహకప్రాంతం చూస్తే 1882–1886మధ్య బ్రిటిష్పాలనలో సంగం, నెల్లూరు ఆనకట్టలు, వాటికి అనుబంధంగా చెరువులు నిర్మించారన్నారు. ఈనిర్మాణాలకు 370 సంవత్సరాలకు పూర్వమే 1515–1520మధ్య శ్రీకృష్ణదేవరాయల పాలనాసమయంలో ఆత్మకూరు నియోజకవర్గంలోని ఆత్మకూరు, అనంతసాగరం, మహిమలూరు తదితర ప్రధాన చెరువులు నిర్మితమయ్యాయని ఆయన వివరించారు. కాగా సోమశిల జలాశయం ఆత్మకూరు నియోజకవర్గంలోనే ఉందని, వాస్తవ పరిస్థితులకు భిన్నంగా రైపేరియన్రైట్స్ పేరుతో ఆత్మకూరు నియోజకవర్గంలోని చెరువులకు సోమశిల నీటిని సక్రమంగా ఇవ్వకపోవడం అత్యంత దారుణమని శ్రీధర్ పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో జిల్లావరప్రదాయని సోమశిల జలాశయం నుండి చెరువులకు నీరందించే సప్లైచానల్స్ తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యాయన్నారు. ఈ ప్రభుత్వ హయాంలో కొట్టుకుపోయిన పించా, అన్నమయ్య ప్రాజెక్టులు, గోట్టుకొట్టుకుపోయిన గుండ్లకమ్మ, పులిచింతల రిజర్వాయర్లు, ఆంధ్రప్రదేశ్ జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు తదితరాలు పూర్తిగా నిర్లక్ష్యానికి గురవుతున్నాయని, సోమశిల రిజర్వాయర్ ముందు గత వరదల్లో పూర్తిగా దెబ్బతినగా మూడేళ్ళయినా మరమ్మత్తులకు నోచుకోలేదని, ఈ డ్యామేజిలను పరిశీలించిన డ్యామ్సేఫ్టీరివ్యూకమిటి యుద్ధప్రాతిపదికన మరమ్మత్తులు చేయాలని చెప్పినా ప్రభుత్వ నిర్లక్ష్యంతో మూడేళ్ళయినా పట్టించుకోనందున ప్రమాదస్థితికి చేరుకుందని ఆయన పేర్కొన్నారు. కేంద్రప్రభుత్వం ఈజలాశయం కోసంఏఐబిపి ద్వారా 30కోట్ల రూపాయలు విడుదలచేసినా మరమ్మత్తులకు వినియోగించకుండా దారిమళ్ళించడం దురదృష్టకరమన్నారు. ఇప్పటికైనా సోమశిల జలాశయంముందు ఆప్రాన్ మరమ్మత్తులకు నిధులు విడుదల చేయాలని, వెంటనే పనులు పూర్తిచేసి సోమశిల జలాశయాన్ని కాపాడాలని జనసేన తరపున డిమాండ్ చేస్తున్నామని శ్రీధర్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పలువురు జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల న్యాయమైన కోర్కెలు ఆమోదించాలి- జనసేన శ్రీధర్



**ఆత్మకూరు,మేజర్న్యూస్:** అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకుల న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం వెంటనే ఆమోదించాలని ఆత్మకూరు నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ నలిశెట్టి శ్రీధర్ డిమాండ్ చేశారు. ఆత్మకూరులోని ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట సమ్మె చేస్తున్న అంగన్వాడీల శిబిరంలో ఆయన పాల్గొని వారికి సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ సమాజంలో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అత్యంత చిత్తశుద్ధిగా సేవలందిస్తూ విధులు నిర్వహిస్తున్న అంగన్వాడీలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం అత్యంత శోచనీయమన్నారు. వారి డిమాండ్లను వెంటనే ప్రభుత్వం పరిశీలించి ఆమోదించాలని ఆయన కోరారు. అంగన్వాడీల సమ్మెలకు, ఆందోళనా కార్యక్రమాలకు తమ పార్టీతరపున మద్ధతుగా నిలుస్తామని శ్రీధర్ వెల్లడించారు. సిఐటియు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ అంగన్వాడీ వర్కర్స్అండ్ హెల్పర్స్ యూనియన్ రెండురోజులుగా సమ్మెబాట పట్టిన విషయం తెల్సిందే. వారి సమ్మెకు సిఐటియు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, సిపిఎం ప్రతినిధులు, కౌలురైతుసంఘం, కులవివక్షవ్యతిరేకపోరాటసమితి, ఐద్వాల ప్రతినిధులు సంఘీభావం తెలుపుతుండగా జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ నలిశెట్టి శ్రీధర్ తమ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వారికి మద్ధతు తెలిపి ఆ శిబిరంలో పాల్గొని తమవంతుగా అంగన్వాడీల పోరాటాలకు సంఘీభావంగా ఉంటామని పేర్కొన్నారు.

సూర్య

గురువారం14 డిసెంబర్2023

## ప్రమాదానికి గురైన కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే.



**కావలి మేజర్ న్యూస్:** కావలి బైరాగు కాలనీ 18 వ వార్డులో దుడ్డు వరలక్ష్మి అనే మహిళ ఇంట్లో దీపం వెలిగించి బయటికి వెళ్లడం తో ఆమె గృహం అగ్ని ప్రమాదానికి గురైంది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని కాలిపోయిన ఇంటిని పరిశీలించి వారికుటుంబానికివెంటనే 50 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. వరలక్ష్మి కుటుంబానికి ధైర్యాన్ని ఇచ్చి మీకు సహాయ సహకారాలు మాపార్టీ ద్వారా ఎల్లప్పుడూ ఉంటాయని ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 18 వ వార్డు వైఎస్సార్ సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పి ఎస్ ఆర్ ట్రస్టు ద్వారా కుటుంబానికి నిత్యవసర సరుకులుపంపిణీ.



**కావలి మేజర్ న్యూస్** కావలిపట్టణంలో మున్సిపల్ 18 వ వార్డులో వరలక్ష్మి మహిళ గృహం అగ్ని ప్రమాదానికి గురైంది. విషయం తెలుసుకున్న పిఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాక వ్యవస్థాపక అధ్యక్షులు పసుపులేటి సుధాకర్ ఆదేశాల మేరకు ఆ కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. వారి కుటుంబానికి ఎల్లప్పుడూ పిఎస్ఆర్ ట్రస్ట్ తోడుగా ఉంటుందని ట్రస్టు కార్యకర్తలు తెలిపారు.

## దంపతులను ఆశీర్వదించిన మాలేపాటి.



**కావలి మేజన్ న్యూస్:**కావలి పట్టణం 31 వ వార్డు కాంద్ర భాస్కర్ నాయుడు కామేశ్వరమ్మ యొక్క కుమారుని శ్రీకాంత్ శ్రీకాంత్ ని పదహారు రోజుల పండుగ కార్యక్రమానికి కావలి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మాలేపాటి సుబ్బరాయుడు హాజరై దంపతులను ఆశీర్వదించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులతో తో కొద్ది నిమిషాలు మాట్లాడారు. వీరితోపాటు టిడిపి రైతు నాయకుడు శ్రీహరి నాయుడు పట్టణ టిఎన్టియుసి అధ్యక్షులు నూతలపాటి శాంతి కుమార్ నాయుడు ఆరికట్ల మధుసూదన్ రావు పులివర్తి రవీంద్ర వర్ధిని భాస్కర్ హరిబాబు మాల్యాద్రి గంగి నాయుడు, రామసుబ్బయ్య, మాల్యాద్రి, పొన్నగంటి రవీంద్రనాథ్ బోయిన చిన్న బాబు తదితరులు ఉన్నారు.

# బ్రహ్మ దేవంలో...... 5.71 కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు.



### మంత్రి కాకాణికి ఘన స్వాగతం పలికిన స్థానికులు.

**ముత్తుకూరు, డిసెంబర్ 13 (మేజర్ న్యూస్)** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి నాయకత్వాన సుమారు 5 కోట్ల 71 లక్షల రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ప్రారంభోత్సవాలు చేశారు. బుధవారం మంత్రి గ్రామానికి విచ్చేశారు. మండల వైకాపా అధ్యక్షులు మెట్టావిష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రికి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. మేళ తాళాలు, కర్పూర హారతులు, పూల వర్షం కురిపించారు. మండల ఎంపీపీ గండవరం సుగుణ, జడ్పిటిసి వెంకటసుబ్బయ్య, సర్పంచ్ సుధాకర్, మాజీ సర్పంచ్ కట్టా సుబ్రహ్మణ్యం, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ జమీల్, గ్రామ సచివాలయం కన్వీనర్లు ,గ్రామ వాలంటీర్లు, గృహసారథులు, ప్రభుత్వ అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రంగాచార్యులకండ్రిగ ,గురవయ్య శాల , లింగాయపాలెం, బ్రహ్మదేవం , ముస్లిం వీధి,ఈదూలవారి పాలెం, గోవిందరెడ్డి పాలెం, కోమటిగుంట , వెడిచర్ల మిట్ట తదితర గ్రామాల్లో అభివృద్ధి పనులు మంత్రి ప్రారంభించారు. అదేవిధంగా వైయస్సార్ విగ్రహం వద్ద శుద్ధి జల కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. అదేవిధంగా వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి మంత్రి నివాళులు అర్పించారు. ప్రారంభోత్సవం అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు. గత తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నికల సమయంలో శంకుస్థాపన చేసింది తప్ప ప్రారంభోత్సవాలు చేయలేదని అలాంటి సంస్కృతి తమ పార్టీకి లేదన్నారు. ఎన్నికల సమయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు ప్రారంభోత్సవాలు చేస్తుంది తప్ప శంకుస్థాపన చేసే ప్రసక్తే లేదని మంత్రి సందర్భంగా తెలిపారు. తుఫాన్ సమయంలో ప్రభుత్వం ఎంతగానో సహాయక చర్యలు చేసిందని మంత్రి తెలిపారు. మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి లాగా అబద్ధాలు చెప్పమన్నారు. వచ్చే ఎన్నికల్లో కచ్చితంగా నూటికి నూరు శాతం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మరలా వస్తుందని మంత్రి పేర్కొన్నారు. మరో మూడు నెలలు ఆగితే ప్రభుత్వం వస్తుందని తెలుగుదేశం నాయకులు కలలు కంటూ ఉన్నారని అవి నెరవేరవు అని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయం డిడిఓ వాసుదేవరావు, వైకాపా సర్పంచులు ఆలపాక శ్రీనివాసులు, ప్రతాప్, మండల ప్రజా పరిషత్ పాలకవర్గం, తదితరులు పాల్గొన్నారు.

# పొట్టెంపాడు లో బహుళ సాధక సౌకర్యం గోదాము ప్రారంభం.

### మంత్రి కాకాణికికృతజ్ఞతలు తెలిపిన రైతులు.

**ముత్తుకూరు, డిసెంబర్ 13 (మేజర్ న్యూస్)** నాబార్డ్ నిధులు 40 లక్షల రూపాయలతో పొట్టెంపాడు గ్రామ నందు నిర్మించిన బహుళ సాధక సౌకర్యం గోదామను రాష్ట్ర మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ప్రారంభించారు. ఈ గ్రామానికి మంత్రి విచ్చేసి ఈ కార్యక్రమాన్ని చేశారు. స్థానిక మాజీ సర్పంచ్ పల్లం రెడ్డి జనార్ధన్ రెడ్డి నేతృత్వంలో ఈ గోదామును మంత్రి ప్రారంభించి రైతాంగానికి అంకితం చేశారు. మండల వైకాపా అధ్యక్షులు మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, రైతులు హాజరయ్యారు. 500 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన ఈ గోదామును ప్రారంభించిన మంత్రి కాకాణికి రైతులు కృతజ్ఞతలు తెలియజేసినారు. అనంతరం మంత్రి కాకాణి మీడియాతో మాట్లాడారు. రైతుల కోసం వైకాపా ప్రభుత్వం ఎంతో చేస్తుందని రైతు



సంక్షేమం లక్ష్యంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# పోలం రాజు గుంట తుఫాను బాధితులకు వస్తువులు పంపిణీ.

**ముత్తుకూరు ,డిసెంబర్ 13 (మేజర్ న్యూస్)** పోలం రాజు గుంట గ్రామపంచాయతీ తుఫాను బాధిత కుటుంబాలకు బుధవారం నిత్యావసర సరుకులు పంపిణీ జరిగింది. స్థానిక సర్పంచ్ దువ్వూరు హారిక రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దువ్వూరు కోదండరామిరెడ్డి సంయుక్తంగా పునరావాసం కుటుంబాలకు పంపిణీ చేశారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మండల వైకాపా అధ్యక్షులుమెట్టా విష్ణు వర్ధన్ రెడ్డి సహకారంతో ఈ వస్తువులు పంపిణీ చేశామని సర్పంచ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆ కుటుంబాలు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సర్పంచ్ హారిక రెడ్డి మాట్లాడారు. పేదలకు ప్రభుత్వం అండగా ఉంటుందని సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



## మిచౌంగ్ తుఫాన్ వల్ల నష్టపోయిన కుటుంబాలకు జిందాల్ మరియు రెడ్ క్రాస్ చేయూత

**చిల్లకూరు మేజర్ న్యూస్:** చిల్లకూరు మండలం,పల్లెవాని దిబ్బ గ్రామములో మిచౌంగ్ తుఫాన్ వల్ల నష్టపోయిన కుటుంబాలకు జిందాల్ స్టీల్ అండ్ పవర్ ఫౌండేషన్ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి దాతృత్వం తో తార్పలిన్ పట్టలు మరియు గృహోపకణ వస్తువులను బుధవారం పంపిణి చేశారు.జిందాల్ పవర్ ప్లాంట్ సపోర్టింగ్ హేడ్ సుల్తాన్ అహ్మద్ మన్సూరి మాట్లాడుతూ... గ్రామానికి కావలసిన అన్ని సదుపాయాలు కల్పిస్తామని మరియు గ్రామ ప్రజల విజ్ఞప్తి మేరకు చదువుకొనే పిల్లలకు సైకిల్స్ ను అందజేస్తామని అని తెలిపారు.రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ ప్రసాద్ కూడా గ్రామానికి అన్నివిధాల సహయాన్ని రెడ్ క్రాస్ సొసైటీ తరుపున అందిస్తాము అని తెలిపారు.ఈ కార్యక్రమములో జిందాల్ పవర్ ప్లాంట్ సపోర్టింగ్ హేడ్ సుల్తాన్ అహ్మద్ మన్సూరి,సరోజ్ పాడి, సెఫ్టే హేడ్ శ్రీనివాస రావు, సి. ఎస్. ఆర్. హేడ్ జోబిన్ మ్యాతివ్ మరియు సి. ఎస్.ఆర్ హెల్త్ డిపార్ట్మెంట్,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తిరుపతి డిస్ట్రిక్ట్ చైర్మన్ డాక్టర్ వి. ప్రసాద్, సెక్రటరీ జి ప్రతీష్, ట్రెజరర్ జి .వి. సుబ్బా రావు, ఎం.సీ మెంబర్



డాక్టర్ కె సుధీర్, లింగవరం పంచాయతీ సర్పంచ్ నానిన సుబ్రమణ్యం, పల్లెవాని దిబ్బ నాయకులు వై. కోటయ్య, బాల చెన్నయ్య,యువత, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల నిర్వహణానిధులు విడుదలచేయకపోవడం శోచనీయం -జిల్లా హెడ్మాస్టర్లసంఘ అధ్యక్షుడు "సోమవరపు"



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** పాఠశాలల నిర్వహణా నిధులను ప్రభుత్వం విడుదలచేయకపోవడం అత్యంత శోఛనీయమని ఆంధ్రప్రదేశ్ ప్రధానోపాధ్యాయులసంఘ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు సోమవరపు భాస్కరరెడ్డి పేర్కొన్నారు. ఈ నిధులు విడుదలచేయనందుకు వ్యతిరేకంగా బుధవారం భోజనవిరామసమయంలో సోమవరపు ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు, ఎంయివోలు తదితరులంతా నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపారు. నాడు-నేడు, అమ్మఒడి, గోరుముద్ద, విద్యాకానుక, ఏఎఫ్‌పి ప్యానెల్ ఏర్పాటు, బైజూస్ తదితర ప్రభుత్వ ప్రాధాన్యతాంశాలను నిర్వహించడం ద్వారా అనేక కష్ట,నష్టాలను భరిస్తున్న ప్రధానోపాధ్యాయులకు పాఠశాల నిర్వహణా నిధులను గత రెండేళ్ళుగా విడుదల చేయకపోవడం అత్యంత శోఛనీయమని భాస్కరరెడ్డి పేర్కొన్నారు. వెంటనే ఈ నిధులు విడుదలచేయకుంటే విద్యుత్‌బిల్లులు, టాయిలెట్ల నిర్వహణ తదితర పనులు చేయడం హెడ్మాస్టర్లు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, వెంటనే నిధులు విడుదల చేయాలని సోమవరపు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు డివిజనల్‌లోని 10మండలాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు. ఏపి ప్రధానోపాధ్యాయుల సంఘ డివిజన్ అధ్యక్షుడు పెంచలయ్య, ప్రధానకార్యదర్శి బుజ్జయ్య, ఓ.వి.ఆర్, శివరామిరెడ్డి, కావాటి సురేష్, ఈసా మాలకొండరావు, నరశింహమూర్తి, అన్నిమండలాల ఎంయివోలు, తదితరులు పాల్గొన్నారు. నెల్లూరు, కావలి,కందుకూరు డివిజన్లలో కూడా పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహించామని ప్రధానోపాధ్యాయులసంఘ జిల్లా అధ్యక్షుడు సోమవరపు భాస్కరరెడ్డి పేర్కొన్నారు.

## సమిష్టిసహకారంతో ఆడుదాంఆంధ్రాను విజయవంతం చేయాలి -ఎంపిడివో



ఆత్మకూరు,మేజర్‌న్యూస్: ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా క్రీడాపోటీలను సమిష్టి సహకారంతో విజయవంతంగా నిర్వహించాలని ఆత్మకూరు ఎంపిడివో పి.ఐజాక్‌ప్రవీణ్ కోరారు. మంగళవారం ఆయన తమ కార్యాలయంలో ఆడుదాం-ఆంధ్రా టోర్నమెంట్స్ నిర్వహణకు సంబంధించిన సచివాలయ ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల15నుండి ఆడుదాంఆంధ్రా టోర్నమెంట్స్ ప్రారంభమవుతాయన్నారు. క్రికెట్, వాలీబాల్, షటిల్‌బ్యాడ్మింటన్, ఖోఖో, కబడ్డీ తదితర క్రీడాపోటీలు నిర్వహించాల్సి ఉందన్నారు. ఈ క్రీడల్లో పాల్గొనేందుకు నమోదు చేసుకున్న వారంతా పాల్గొనేలా ప్రోత్సహించాలని, సచివాలయాల పరిధిలో హైస్కూల్స్‌లో ఆటస్థలాలను చదును చేయించాలని ఆయన సూచించారు. ఆయా గ్రామాల్లో క్రీడాపోటీలను గురించి ప్రజలకు తెలియజేయాలని, అందరూ పాల్గొనేలా చూడాలని, ఆయా ప్రాంతాల ప్రజాప్రతినిధులు, నాయకుల సహకారం తీసుకోవాలని ఐజాక్‌ప్రవీణ్ సూచించారు. ఉత్సాహపూరిత వాతావరణంలో ఈ పోటీలను నిర్వహించాలని ఆయన కోరారు. ఎంపిపి,సర్పంచ్‌లు, ఎంపిటిసి,జెడ్పిటిసి మెంబర్లు తదితరులందరినీ టోర్నమెంట్స్‌కు ఆహ్వానించాలని, తగిన ఏర్పాట్లతో ఈ పోటీలు నిర్వహించాలని ఎండివో ఐజాక్‌ప్రవీణ్ కోరారు. ఈకార్యక్రమంలో ఎన్‌ఆర్‌యిజిఎస్ ఏపివో ఎం.శిరీష, వైకెపి ఏపిఎం వెంకమ్మ, ఆర్‌డబ్ల్యుఎస్ ఏయియి నయోమి, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయస్థాయి టోర్నమెంట్స్ ప్రత్యేకాధికారులు పాల్గొన్నారు.

# డిమాండ్లు ఆమోదించేంతవరకు నిరవధిక సమ్మె





**-ప్రభుత్వం నిర్లక్ష్యంవీడాలి**
**-పలుసంఘాల సంఘీభావం**
**-2వరోజుకు చేరిన సమ్మె,నిరసన**

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** న్యాయమైన తమ కోర్కెలను పాలకులు ఆమోదించేంతవరకు తాము చేపట్టిన సమ్మెను విరమించేదిలేదని,దయనీయమైన తమ పరిస్థితిపట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం విడనాడాలని, ఇచ్చిన హామీలు కూడా నెరవేర్చాలని,సిపిఎం, సిఐటియు, అంగన్‌వాడీ వర్కర్స్‌అండ్ హెల్పర్స్ యూనియన్ నేతలు, సంఘీభావంగా పాల్గొన్న నియోజకవర్గ జనసేన నేత తదితరులు తీవ్రస్థాయిలో హెచ్చరించి ప్రభుత్వ వైఖరిపట్ల ధ్వజమెత్తారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్‌హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో డిమాండ్ల సాధనకోసం మంగళవారం నుండి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు విధులకు హాజరుకాకుండా ప్రారంభించిన నిరవధిక సమ్మెకు బుధవారానికి 2వరోజుకు చేరుకొని కొనసాగుతోంది. ఇందులో భాగంగా వారంతా ఆత్మకూరులోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వవైఖరిపట్ల వారంతా నిరసనతో గళమెత్తి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తించారు. తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే ఆమోదించాలని వారు నినదించారు. అంగన్‌వాడీ వర్కర్స్‌అండ్‌హెల్పర్స్ యూనియన్ ఆత్మకూరు ప్రాజెక్టు కమిటీ ప్రధానకార్యదర్శి పి.రాధ, ఈసమ్మెకు సంఘీభావంగా పాల్గొన్న జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ నలిశెట్టి శ్రీధర్, సిఐటియు మండల కార్యదర్శి కొండమూరు హజరత్తయ్య,అధ్యక్షుడు ఆత్మకూరు నాగయ్య, మున్సిపల్ మాజీ వైస్‌చైర్మెన్ షేక్ సంధాని, ఐద్వా అధ్యక్ష,కార్యదర్శులు లక్ష్మమ్మ, గుల్జార్‌బేగమ్, పట్టణ సిపిఎం కార్యదర్శి కె.డేవిడ్‌రాజు, జిల్లా కౌలురైతులసంఘ ఉపాధ్యక్షుడు జి.లక్ష్మిపతి, తదితరులు ప్రసంగించారు. తీవ్ర ఆవేదనలో ఉన్న అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు సమ్మెబాటకు నిర్ణయించుకొని మంగళవారం నుండి విధులకు హాజరుకావడం లేదని, అయినా ప్రభుత్వం స్పందించకపోవడం అత్యంత దారుణమని వారు పేర్కొన్నారు.తెలంగాణా కన్నా అదనంగా మనరాష్ట్రంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులకు వేతనాలు చెల్లిస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి పట్టించుకోవడం లేదని, సుప్రీమ్‌కోర్టు తీర్పుప్రకారం గ్రాట్యుటి అమలు చేయడం లేదని, పూర్తిసమయం కేటాయించి విధులు నిర్వహిస్తున్నా అంగన్‌వాడీలు కనీసవేతనాలకు నోచుకోవడం లేదని, ఎన్నిదపాలు ఆందోళనలు చేసినా ఏమాత్రం ఫలితమివ్వలేదని, దాంతో అనివార్యమై నిరవధిక సమ్మెకు దిగాల్సివచ్చిందని వారు తెలిపారు. పెరుగుతున్న నిత్యావసరసరుకుల ధరలు, విద్యుత్, ఆర్టీసీ చార్జీలు తదితరాల దృష్ట్యా తమకు కనీసవేతనాలివ్వాలని పదేపదే వారు కోరుతూ న్యాయమైన కోర్కెలను ఆమోదించాలని ప్రాధేయపడుతున్నా పాలకులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు నిబంధనలమేరకు సేవలందిస్తున్నామని, రకరకాల యాప్‌లతో సతమతమవుతున్నామని, అదనపు పనిభారం పెరిగిందని, విజిట్ల పేరుతో ఫుడ్‌కమీషనర్, ఇంకా పలువురు అవమానిస్తూ వేధింపులకు గురిచేస్తున్నారని, తమకు కనీసవేతనాలిచ్చే అంశం మాత్రం పట్టించుకోవడం లేదని యూనియన్ ప్రాజెక్టుకమిటీ కార్యదర్శి రాధ పేర్కొన్నారు. అంగన్‌వాడీలకు తెలంగాణాకన్నా అదనంగా వేతనాలు చెల్లించాలని, రాష్ట్రంలో అంగన్‌వాడీలందరికీ సుప్రీమ్‌కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటి అమలుచేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ 5లక్షలు ఇవ్వాలని, వేతనంలో సగం పెన్షన్‌గా ఇవ్వాలని, మినీసెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, మినీవర్కర్లకు ప్రమోషన్ ఇవ్వాలని, హెల్పర్ల ప్రమోషన్లకు వయోపరిమితి 50సంవత్సరాలకు పెంచాలని, రాజకీయజోక్యం అరికట్టాలని, ఎఫ్‌ఆర్‌ఎస్‌ను రద్దుచేయాలని, అన్ని యాప్‌లను ఒకే యాప్‌గా మార్చాలని, సర్వీసులో ఉంటూ మృతిచెందిన కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, భీమా అమలుచేయాలని, పెండింగ్‌లో ఉన్న సెంటర్ అద్దెలు, టిఏబిల్లులు తదితర బకాయిలను వెంటనే చెల్లించాలని, వేతనంతోకూడిన మెడికల్‌లీవ్ సౌకర్యం కల్పించాలని, రిటైర్మెంట్ వయసు 62సంవత్సరాలకు పెంచాలని, గౌరవవేతనాన్ని సిపిఎంఎస్ నుండి తొలగించాలని, అన్ని సంక్షేమపథకాలు అమలుచేయాలని, లబ్దిదారులకు నాణ్యమైన ఆహారాన్ని సరఫరాచేయాలని, ప్రీస్కూల్‌లను బలోపేతం చేయాలన్న డిమాండ్ల సాధనకోసం అంచెలంచెల పోరాటాన్ని తమ యూనియన్ నిర్ణయించిన అనంతరం సమ్మె చేస్తున్నామని రాధ పేర్కొన్నారు. నవంబరు20వతేదీ ఐసిడిఎస్ సిడిపివోలు, పిడిలకు సమ్మె నోటీసులివ్వడం, తమ కోర్కెలను ఆమోదించేంతవరకు నిరవధిక సమ్మెకొనసాగిస్తామని రాధ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సెక్టారు లీడర్లు కె.రమణమ్మ, ఎస్. విజయమ్మ, ఆర్.సుప్రజ, ఏ.మస్తానమ్మ, పి.పద్మావతి, జి.శ్రీదేవి, విజయమ్మ, రూతమ్మ, వెంకటరమణమ్మ, విజయభారతి, భాగ్యలక్ష్మి, ఆత్మకూరు, ఏఎస్‌పేట,సంగం,చేజర్ల మండలాలలకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణచట్టం పాటించాలి -ప్లాస్టిక్‌ను నివారించాలి



ఆత్మకూరు,మేజర్‌న్యూస్: సమాజంలో అందరూ పర్యావరణ చట్టాలు పాటించాలని, ప్లాస్టిక్‌ను నిరోధించాలని ఆత్మకూరు మున్సిపల్ కమీషనర్ బి.నాగేశ్వరరావు కోరారు. బుధవారం ఆత్మకూరులోని ఏసిఎస్‌ఆర్‌కాలనీ సచివాయం వద్ద పర్యావరణ నెట్‌వర్క్ ఆధ్వర్యంలో అభ్యుదయ మహిళామండలి నిర్వహణలో ప్లాస్టిక్ నిరోధక అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. తొలుత ర్యాలీ నిర్వహించిన అనంతరం అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈకార్యక్రమంలో కమీషనర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం తెచ్చిన పర్యావరణచట్టం1986, ప్లాస్టిక్ వ్యర్ధనిర్వహణా నియమాలు2011, అలాగే కేంద్రప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛభారత్ కార్యక్రమాల ప్రధాన లక్ష్యంగా ప్లాస్టిక్‌ను బంధించమేనన్నారు. అభ్యుదయమహిళామండలి అధ్యక్షురాలు జె.జయలక్ష్మి ప్రసంగిస్తూ పర్యావరణపరిరక్షణ సమాజంలో అత్యంత ఆవశ్యకమన్నారు. ప్రధానంగా ప్లాస్టిక్ కవర్ల వినియోగం నిరోధించాలని, కాటన్‌కవర్లను వినిగించుకోవాలని ఆమె కోరారు. ప్లాస్టిక్ కవర్లను ఎక్కడబడితే అక్కడ వేయరాదని, వాటిని కాల్చివేయాలని జయలక్ష్మి సూచించారు. పర్యావరణనెట్‌వర్క్ కన్వీనర్ కె.విజయబాబు మాట్లాడుతూ జనవరినెలలో ప్లాస్టిక్ కవర్లను బంధించి కాటన్‌క్లాత్‌తో తయారుచేసిన కవర్లు, బ్యాగులను వినియోగించుకోవాలని , తమవంతుగా కాటన్‌బ్యాగులను పంపిణీ చేస్తామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో స్వచ్ఛందసంస్థ ప్రతినిధి ఎం.నాగార్జున, స్థానిక రెడ్‌క్రాస్‌సొసైటి అధ్యక్షుడు మొహ్మద్ సాధిక్‌హుస్సేన్, వైసిపి నాయకుడు కొండా వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.

## కరటంపాడులో తపాలా ఉద్యోగుల నిరసన

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** గ్రామీణ తపాలా ఉద్యోగుల దేశవ్యాప్త నిరవధిక సమ్మెలో భాగంగా బుధవారం ఆత్మకూరు మండలం కరటంపాడులో తపాలా ఉద్యోగులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా యూనియన్ ప్రతినిధులు ప్రసంగిస్తూ తమ డిమాండ్లను వివరించారు. 8గంటలపని మరియు పెన్షన్‌తోసహా అన్ని ప్రయోజనాలు మంజూరుచేయాలని, సీనియర్ పజిడిఎస్ ఉద్యోగులకు 12, 24, 36 సంవత్సరాల సర్వీసుకు అదనపు ఇంక్రిమెంట్ మంజూరుచేసి ఆర్థిక ఉన్నతి కల్పించాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ 5లక్షలకు పెంచాలని, గ్రాట్యుటి 5లక్షలకు పెంచాలని, పెయిడ్‌లీవులు 180రోజులవరకు దాచుకొని నగదుగా మార్చుకొను సౌకర్యం కల్పించాలని, జిడిఎస్ మరియు వారి కుటుంబసభ్యులకు వైద్యసౌకర్యం కల్పించాలని, కమలేష్‌చంద్ర కమిటీ శిఫార్సులను అమలుచేయాలని, ఎస్‌డిబిఎస్‌కు జిడిఎస్ కాంట్రిబ్యూషన్ 10శాతం మరియు డిపార్ట్‌మెంట్10శాతం కాంట్రిబ్యూషన్ ఇవ్వాలని, తాత్కాలిక పెన్షన్ సౌకర్యం కల్పించాలని, ఇన్‌సెంటివ్, కమీషన్ పద్ధతి రద్దుచేసి జిడిఎస్‌లు చేసే ప్రతిపనిని వర్క్‌లోడ్‌కు తీసుకోవాలని, టార్గెట్లు, మేళాల రూపంలో జిడిఎస్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న అన్నిరకాల వేధింపులు ఆపివేయాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో గ్రామీణ తపాలా ఉద్యోగులసంఘ నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## సబ్సిడీ తో రైతులకు విత్తనాలు పంపిణీ.



**నాయుడుపేట (మేజర్ న్యూస్):** ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మిచ్చాంగ్ తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన రైతులను ఆదు కోవాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ విత్తనాలను సూళ్లురుపేట నియోజకవర్గ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య ఆదేశాల మేరకు వైసీపీ జిల్లా కార్యదర్శి ఓట్టూరు కిషోర్ యాదవ్, ఎంపిపి కురగొండ ధనలక్ష్మి లు బుధవారం కల్లిపేడు రైతు భరోసా కేంద్రం వద్ద రైతులకు 80 శాతం సబ్సిడీతో విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కిషోర్ యాదవ్ మాట్లాడుతూ తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా నిలవాలనే సదుద్దేశంతో రైతులకు సబ్సిడీపై విత్తనాలను అందజేయడం జరుగుతుందని, అదేవిధంగా తుఫాను ప్రభావంతో నష్టపోయిన ప్రజలకు కూడా వివిధ రకాలుగా సహకారం అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అత్తికాయల కృష్ణవేణి,వైసీపీ సీనియర్ నాయకులు కరుణాకర్ రెడ్డి,అత్తికాయల శ్రీనివాసులు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## రూ.50 లక్షలతో సి. సి. రోడ్లకు శంకుస్థాపన-సిటీ ఎమ్మెల్యే అనిల్.



**నెల్లూరు మేజర్ న్యూస్:**నెల్లూరు నగరంలోని 44వ డివిజన్ లీలామహల్ సెంటర్‌లో రూ.50 లక్షలతో నిర్మిస్తున్న సి.సి.రోడ్డుకు నగర శాసనసభ్యులు డాక్టర్ అనీల్‌కుమార్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సిటీ ఎమ్మెల్యే అనిల్ మాట్లాడుతూ లీలామహల్ రోడ్డులో ట్రాఫిక్ ఎక్కువగా వుండి, రోడ్డు కూడ డ్యామేజీ కావడంతో రోడ్డును కొద్దిగ వెడల్పు చేసుకొని సి.సి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఎండి.ఖలీల్‌అహ్మద్, కార్పొరేటర్ నీలి రాఘవరావు, వైఎస్ఆర్‌సిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బియ్యం,సరుకులు ఇవ్వక పోతేలితహసీల్దార్ కార్యాలయం ముట్టడి

**వాకాడు మేజర్ న్యూస్**తిరుపతి జిల్లా వైకాపా అధ్యక్షులు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి స్వగ్రామమైన వాకాడు బి సి కాలనీలో తుఫాన్ బాధితులకు అధికారుల నిర్లక్ష్యం కారణంగా కొన్ని కుటుంబాలకు బియ్యం, నిత్యవసర సరుకులు అందలేదని ఆవేదన తెలియ జేశారు.బుధవారం బి సి కాలనీ వద్ద బి సి కాలనీ వాసులు అధికారుల తీరు పై నిరసన తెలియ జేశారు. ఒక వైపు చెరువు, మరో వైపు ఏరు వున్నందు వల్ల కాలనీ ప్రజలు తుఫాన్ సమయం లో ఎన్నో ఇబ్బందులు పడు తున్నారు.తుఫాన్ ఆగి వారం రోజులు దాటినా తమ గురించి పట్టించు కోలేదన్నారు.ఈ మండలానికి వచ్చిన సీఎం జగన్ మోహన్ రెడ్డి మండలం లో అందరికి బియ్యం సరుకులు,2,500 రూపాయలు నగదు ఇవ్వమని చెప్పినా అధికారులు ఇవ్వడం లేదన్నారు. సాయంత్రం లోగా బియ్యం, సరుకులు ఇవ్వక పోతే రేపు తహసీల్దార్ ఆఫీస్ వద్ద ముట్టడి చేస్తామని హెచ్చరించారు.తుఫాన్ సమయం లో బి సి కాలనీ డీలర్ వద్దకు బియ్యం, సరుకులు చేరిన ప్పటికీ కొద్ది మందికి మాత్రమే ఇచ్చి మిగిలిన వాటిని వేరే డీలర్ వద్ద కు పంపేశారన్నారు.ఇక్కడ నివసించే వారందరు పేదవారేనని అధికారులు సరే తమ ఓటు కోసం వచ్చే నాయకులు కూడా పట్టించు కోలేదు,ఏమయ్యారో తెలియడం లేదని తమ ఆక్రోసం వెళ్ళబుచ్చారు.

# జగనన్నకు చెబుదాం ఫిర్యాదులపై తక్షణ పరిష్కారం.





## నాయుడుపేట మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక.

**నాయుడుపేట, (మేజర్ న్యూస్):**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారానికి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని బుధవారం తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణం లోని కేకే కళ్యాణ సదన్ లో అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా. జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, సుళ్ళూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యలు హాజరుకావలసి ఉన్నప్పటికీ నేడు తిరుపతిలో ముఖ్యమంత్రి పర్యటన ఉన్న కారణంగా ఈ కార్యక్రమానికి వారు హాజరు కాలేకపోయారు. ఈ కార్యక్రమాన్ని నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ వి శ్రీనివాస రావు అధ్యక్షతన నాయుడుపేట మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి కటకం దీపిక ముఖ్యఅతిథిగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాయుడుపేట.ఎంపీపీ కురగొండ్ల ధనలక్ష్మి, తహసిల్దార్ మాగర్ల రాజేంద్ర, నాయుడుపేట యం.పి. డి.ఓ, విద్యుత్ శాఖ ఏ ఈ., ఇరిగేషన్ డిపార్ట్మెంట్ డీ.ఈ.ఈ, ఏ.ఈ.లు పాల్గొని అర్జీదారుల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. నాయుడుపేట పట్టణంలో ప్రజలు ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్యలైన సైడ్ కాలువల పూడికతీత కోసం,
ఇంటి స్థలం కోసం, రేషన్ కార్డుల కోసం ప్రజలు అర్జీలను సమర్పించారు.
ఈ సందర్భంగా చైర్పర్సన్ కటకం దీపిక మాట్లాడుతూ, వివిధ సమస్యలపై జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులపై తక్షణ పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక తో పాటు నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, నాయుడుపేట ఎంపీపీ కే ధనలక్ష్మి,
మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ప్రముఖ న్యాయవాది చదలవాడ.కుమార్, దారా రవి, షబ్బీర్,పాలేటి నాగార్జున మొదలగు కౌన్సిలర్లు మరియు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి అవినీతికి అంతులేదు.

## త్వరలో 9 కోట్ల రూపాయల దోపిడీని ఆధారాలతో బయటపెడతా. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండ్లపల్లి భరత్ కుమార్ యాదవ్.



**కావలి మేజర్ న్యూస్:**కావలి ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి అవినీతికి అంతు లేదని ఇటీవల ఇరిగేషన్ లో 9 కోట్ల రూపాయలు దోపిడీ చేసారని వాటి ఆధారాలతో సహా త్వరలో బయటపెడతానని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండ్లపల్లి భరత్ కుమార్ యాదవ్ తెలిపారు. ఆయన పట్టణంలోనే వైట్ హౌస్ కన్వెన్షన్ హాల్లో బుధవారం బిజెపి నాయకులతో కలిసి రాబోయే ఎన్నికల్లో కలసికట్టుగా పనిచేసి పార్టీ కోసం కృషి చేయాలని నాయకులతో కలసి చర్చించారు. అనంతరం మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేసింది ఏమీ లేదని ,కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను తమ ఫోటో వేసుకొని ప్రజల్ని మాయ చేయడం తప్ప ఈ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని ఎద్దేవా చేశారు. కావలిలో ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి కూడా అభివృద్ధి చేసింది శూన్యం అని అన్నారు. ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డికి రాబోయే ఎన్నికల్లో టికెట్ కూడా రాదని ఆయనకు వైసీపీ అధిష్టానం టికెట్ ఇస్తే సంతోషిస్తామని తెలిపారు. అధిష్టానం ఒకవేళ టికెట్ ఇచ్చినా ఓడిపోవడం ఖాయమని జోష్యం చెప్పారు. ఆయన చేసిన దోపిడీ దుర్మార్గాలు, కావలి ప్రజలకు తెలుసు అన్నారు. గ్రావెల్ మాఫియా, భూ మాఫియా ,ఇసుక మాఫియా తో కోట్ల రూపాయలు దోచుకున్నారన్నారు. ఆయన అవినీతి మొత్తం కావలి ప్రజలకు తెలుసు అన్నారు. అలానే ఇటీవల కాలంలో ఇరిగేషన్లు 9 కోట్ల రూపాయలు నిధులను దోచుకున్నారని వాటికి సంబంధించిన ఆధారాలకు సహా త్వరలో బయటపెడతానని అలానే మున్సిపల్ నిధులను కూడా స్వాహా చేసిన వాటిని ప్రజల ముందు పెడతామన్నారు. కావలి పట్టణంలో అభివృద్ధి చేసింది ఏమీ లేదని కనీసం తుమ్మలపెంట రోడ్డు ముసునూరు, రోడ్డు, ఆయన ఇంటి ముందు రోడ్డు కూడా వేయలేని దుస్థితిలో ఎమ్మెల్యే ఉన్నారన్నారు. పెద్ద పవని రైల్వే బ్రిడ్జి కూడా అసంపూర్తిగా ఉందన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు బ్రహ్మానందం బిజెపి బోగోలు అల్లూరు కావలి మండలాల అధ్యక్షులు నూకసాని శ్రీనివాసులు, కన్యకూరు శ్రీనివాసులు, మామిడాల వెంకటేశ్వర్లు, ప్రసాద్, బిజెపి నాయకులు మంద కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారికీ భూ పట్టాల పంపిణీ



**రాపూరు మేజర్ న్యూస్:-**మండల కేంద్రమైన ఎంపీడీఓ కార్యాలయం ప్రాంగణం లో ఏర్పాటు చేసిన సభకు బుధవారం వెంకటగిరి నియోజకవర్గం సమన్వయ కర్త రాంకుమార్ రెడ్డి విచ్చేసి రాపూరు మండల వైసీపీ పార్టీ నాయకులతో కలసి భూ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీ కి సంబంధించిన కిట్లు వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన కిట్లను నేదురు మల్లి రామ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాసులకు అందజేసి అర్హతలకు భూపట్టాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం సందర్భంగా నేదురు మల్లి రామ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అక్కడ ఉన్న ప్రజలను మీరు ఈ కార్యక్రమానికి ఎందుకు వచ్చారు అంటూ అడగటంతో అక్కడ ఉన్న ప్రజలు ఏ స్పందన లేకపోవడంతో మీరందరూ ఇక్కడికి ఎందుకు వచ్చారు అంటే మీ భూమిపై సర్వహక్కులు ఉన్నా సాగు చెయ్యక అమ్మడం లేదు కాబట్టి మీకు వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకం కింద అర్హత కలిగిన వారికి భూపట్టాలను పంపిణీ చేసేస్తందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేశాము.100 మంది లబ్ధిదారులకు 178 ఎకరాలు కలిగిన భూమిని ఎన్నో సంవత్సరాలు నుండి సాగు చేస్తున్న భూస్వాములకు ఈ పట్టాలను ఇవ్వడం జరిగింది ఈ పట్టాల ద్వారా భూస్వాములకు తమ భూమిపై సర్వహక్కులు కలిగి ఉంటాయని ఎవరైనా ఈ పట్టాదారుల పై పిటిషన్ పెట్టిన చెల్లదు అంటూ వివరిస్తూ తెలుగుదేశం పార్టీపై విమర్శిస్తూ ఎన్నో సంవత్సరాల నుండి అది చేస్తాం ఇది చేస్తాం అని చెప్పడమే తప్ప ఏ రోజు చేసింది లేదు ఇప్పుడు కూడా ఈ వైయస్సార్ సిపి పార్టీ తరుపున వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంతోమంది లబ్ధిదారులకు లబ్ది చేపట్టారు ఇదే కాక ఇప్పుడు కూడా సాగు చేసుకున్న భూ పట్టాలు లేకుండా ఉన్నవారికి భూ పట్టాలను కూడా పంపిణీ చేయడం జరిగింది.ఇదంతా వైయస్ జగన్మోహన్ రెడ్డి యొక్క ఘనత అంటూ వివరించారు.ఈ కార్యక్రమం లో మండలస్థాయి అధికారులు,సచివాలయం సిబ్బంది,మండలస్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పాదయాత్రలో ఇచ్చిన హామీలను అమలు చేయాలి






**- సిఐటియు**

**- తెలుగుదేశం సంఘీభావం**

**గూడూరు, మేజర్‌న్యూస్** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలని ఆంధ్రప్రదేశ్ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు డిమాండ్ చేశారు. గూడూరులో అంగన్వాడీల నిరవధిక సమ్మె బుధవారం నాటికి రెండవ రోజుకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలు అనేక దపాలుగా వినతి పత్రాలు ఇచ్చిన నిరసన తెలియజేసిన ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 2017 నుంచి టిఏ, డిఏ పెండింగ్ లో ఉన్నాయని ఆ బిల్లులను వెంటనే ఇవ్వాలని కోరారు. వేతనంతో కూడిన మెడికల్ లీవ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. రకరకాల యాప్ ల పేరుతో తీవ్రమైన పని భారాన్ని మోపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పని భారాన్ని తగ్గించాలని, న్యాయపరమైన సమస్యలు పరిష్కరించేంతవరకు నిరవధిక సమ్మెను కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి అధ్యక్షురాలు ఏ ఇంద్రావతి, కార్యదర్శి బిఎస్ప్ర భావతి, సెక్టార్ లెటర్స్ జె లక్ష్మి ఎస్కె ఆశియా, మునికుమారి, మంగమ్మ, హైమావతి, ఇ పెంచలమ్మ, కౌలు రైతు సంఘం నాయకులు జోగి శివకుమార్, సిఐటియు పట్టణ అధ్యక్షులు బివి రమణయ్య, కార్యదర్శి ఎస్ సురేష్, పామ%శీ%జి మణి, ఏ.ప్రసాద్, గుర్రం.రమణయ్య,జి.మధు, బి. చంద్రయ్య, బి.నారాయణ తదితరులు పాల్గొన్నారు.

**తెలుగుదేశం సంఘీభావం**

సమ్మె చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలకు మాజి ఎంఎల్ఏ, తెలుగుదేశం పార్టీ గూడూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ పాశిం సునీల్‌కుమార్ సంఘీభావం ప్రకటించారు. శిబిరం వద్దకు చేరుకొని సునీల్ కుమార్ అంగన్‌వాడి కార్యకర్తల న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలన్నారు. వీరితోపాటు ఆర్టీసీ, ఎల్ఐసి, గూడూరు, చెన్నూరు భవన నిర్మాణ కార్మిక సంఘాల నాయకులు శిబిరం వద్దకు వచ్చి సంఘీభావం తెలియజేశారు.

# సర్వేకు రైతులు సహకరించాలి



**. ఉదయగిరి మేజర్ న్యూస్.**మండలంలోని గండిపాళెం రెవెన్యూలో త్వరలో నిర్వహించనున్న భూ రీ సర్వేకు రైతులు సహకరించాలని తహసీల్దారు సానా శ్రీనివాసులరెడ్డి పేర్కొన్నారు. బుధవారం రీ సర్వేకు సంబంధించి గ్రామంలోని రామాలయం గుడి వద్ద గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి కలిగిన ప్రతి రైతు వారి భూములకు సంబంధించిన పత్రాలను సర్వే సిబ్బందికి ఇచ్చి సహకరించాలన్నారు. ప్రభుత్వమే ఉచితంగా వారి భూములకు హద్దులు చూపడంతోపాటు పాసుపుస్తకాలు మంజూరు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొల్లపల్లి కల్పన, పంచాయతీ కార్యదర్శి అమర్నాథ్ రెడ్డి, వీఆర్వో బిల్లుపాటి వెంకటేశ్వర్లు, సర్వేయరురవి తదితరులు పాల్గొన్నారు.

# వరద ప్రభావిత ప్రాంతాల్లో నేడు కేంద్ర బృందం పర్యటన



**కోట మేజర్ న్యూస్** తిరుపతి జిల్లా కోట ,వాకాడు మండలాల లోని బిచాంగు తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో గురువారం కేంద్ర బృందం పర్యటిస్తున్నట్లు డి ఎల్ పి ఓ వెంకటరమణ తెలిపారు. తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న ఊ నుగుంటపాలెం రోడ్డు, విద్యానగర్ విద్యుత్ సబ్ స్టేషన్, వాకాడు మండలం బాలిరెడ్డి పాలెం లో దెబ్బతిన్న స్వర్ణముఖి ప్రాంతాలలో పర్యటించి నష్టాన్ని అంచనా వేయనున్నట్లు డిఎల్పిఓ పేర్కొన్నారు. అనంతరం కేంద్ర బృందం పరిశీలించే ప్రదేశాలను పరిశీలించి ఏర్పాట్లను పూర్తి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఈవో పి ఆర్ డి నయీమ్, సెక్రటరీ కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్ వాడీల ఆందోళన బాట



**కోట, మేజర్ న్యూస్** తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేంతవరకు ఆందోళన విరమించేది లేదని అంగన్వాడీ వర్కర్లు, ఆయాలు స్పష్టం చేశారు. కోట పట్టణ కేంద్రంలోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట బుధవారం వీరంతా ఆందోళన చేపట్టారు. అంగన్వాడీలు చేపట్టిన సమ్మెకు సిఐటియు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చి అంగన్వాడీ కార్యకర్తల ను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. 2022లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు గ్రాడ్యుటి అమలు చేయాలని ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు పద్మజాలీల,విజయమ్మ,కవిత ,కృష్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతున్న తన అభిమాని పరామర్శించిన. విష్ణు.



**కావలి మేజర్ న్యూస్ :**నెల్లూరు అపోలో హాస్పిటల్ కావలి నియోజకవర్గం సింగపేటకు చెందిన కోడూరు శివకుమార్ రెడ్డి అనారోగ్యంతో నెల్లూరు అపోలో హాస్పిటల్ చికిత్స తీసుకుంటున్న శివకుమార్ రెడ్డి సోదరులను బుధవారం కావలి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి అపోలో హాస్పిటల్ కు వెళ్లి వారిని పరామర్శించారు. అనంతరం కుటుంబ సభ్యుల లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వీరితో పాటు వీరి అభిమానులు పంగా వెంగల్ రెడ్డి మిగతా అభిమానులు ఉన్నారు.

## అంగన్వాడీల సమస్యలు పరిష్కరించేంతవరకు సమ్మె విరమించం




**ఉదయగిరి మేజర్ న్యూస్.** రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలను పరిష్కరించేంతవరకు సమ్మె విరవించబోమని జంగనేవాడీల అంగనవాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ బుధవారం ఐసిడిసి ప్రాజెక్టు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారుపరిష్కరించేంతవరకు సమ్మెను ఆపే ప్రసక్తేలేదని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్ప్ ర్స్ యూనియన్ బుధవారం ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట నినాదాలతో కూడిన నిరసనను వ్యక్తం చేశారు ఈ సందర్భంగా సిఐటియు నాయకురాలు రెహనా బేగం మాట్లాడుతూ అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి రిటైర్డ్ బెనిఫిట్స్ ను కల్పించాలన్నారు పెండింగ్లో ఉన్న డిఏ లో బకాయిలను వెంటనే చెల్లించాలని అంగన్వాడి వర్కర్లకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు అంగన్వాడీల డిమాండ్ ప్రభుత్వం పెడచెవిన పెడితే తెలంగాణలో పడిన గతే ఇక్కడ పడుతుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రజియా బేగం సిఐటియు నాయకులు కాకు వెంకటయ్య అంగన్వాడి వర్కర్లు ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## తపాలా ఉద్యోగుల ఆందోళన



**ఉదయగిరి మేజర్ న్యూస్.**దేశ వ్యాప్తంగా పోస్టల్ ఉద్యోగులు నిర్వహిస్తున్న సమ్మెలో భాగంగా బుధవారం గలడిపాలెం తపాలా కార్యాలయ సిబ్బంది ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామీణ డాక్ సేవక్ ఉద్యోగులు తమ సమస్యలు పరిష్కరించేంతవరకు సమ్మెను కొనసాగిస్తామన్నారు. జీడీఎస్ ఉద్యోగులకు తపాలా కార్యాలయ ఉద్యోగులు సహాయ సహకారాలు అందిచరన్నారు . ఈ కార్యక్రమంలో గురుమూర్తి, రమణయ్య, సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమణలో పంచాయతీ దొరువు



### అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని సిపిఎం నేతల డిమాండ్

**(ఇందుకూరుపేట మండలం సూర్య మేజర్ న్యూస్)**ఆక్రమణ చర నుంచి పంచాయతీ దొరువును కాపాడాలని సిపిఎం నేతలు డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా తాసిల్దార్ సుబ్బయ్యకు, మండల ఈవో ఉషారాణి కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని నరసాపురం గ్రామానికి సంబంధించి పంచాయతీ దొరువు సర్వేనెంబర్ 163/1 లో 1.11 సెంట్లు దొరువు ఆక్రమణకు గురైంది అని అన్నారు. గతంలో ఎకరా 11 సెంట్లు ఉన్న దొరువు నేడు కేవలం 32 సెంట్లు మాత్రమే ఉండడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. ఆక్రమణకి గురైన పంచాయితీ దొరువు స్థలం విలువ సుమారు నాలుగు కోట్ల రూపాయలు మేరా ఉంటుందని తద్వారా ప్రభుత్వ ఆస్తులకు భారీగా గండి పడుతుందని అన్నారు. ఆక్రమణ గురైతే సంబంధిత శాఖ అధికారులు ఇప్పటివరకు పట్టించుకోకపోవడంపై కిందిస్థాయి అధికారులపై విమర్శలు వినిపిస్తున్నాయన్నారు. అక్రమార్కుల నుంచి కిందిస్థాయి అదికారులు భారీగా ముడుపులు అందుకున్నారన్న ప్రచారం మండలంలో జోరుగా సాగుతుందన్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ ఆస్తులు కొల్లగొడుతున్న అక్రమార్కులపై చర్యలు తీసుకొని దొరువును కాపాడాలని సిపిఎం నేతలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం కార్యదర్శి మైపాటి కోటేశ్వరరావు, లీగల్ అడ్వైజర్ శ్యామ్ రెడ్డి, డివైఎఫ్ఐ నాయకులు చీమకుర్తి శ్రీనివాసులు రెడ్డి, వెన్ను వేణు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పక్షపాతి సియం జగన్ : పోలంరెడ్డి



**పెళ్లకూరు మేజర్ న్యూస్ :**ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రైతుల పక్షపాతి అని మండల పరిషత్ అధ్యక్షులు పోలంరెడ్డి శేఖర్ రెడ్డి తెలిపారు.మండలంలోని పునబాక రైతు భరోసా కేంద్రం నందు మండల వ్యవసాయ శాఖ అధికారిణి జి. ప్రవీణా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విత్తనాల పంపిణి కార్యక్రమంలో వారు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో మండలంలోని వరి నార్లు పోసిన రైతులు తీవ్రంగా నష్టపోయారని వారు తెలిపారు.నష్టపోయిన రైతులను అతి తక్కువ సమయంలోనే వారిని మండల వ్యవసాయ శాఖ అధికారులు గుర్తించి ప్రభుత్వం తరపున ఇస్తున్న విత్తనాలను సబ్సిడీ ద్వారా రైతులకు ఇవ్వడం చాలా గర్వకారణమని వారు తెలిపారు. నష్టపోయిన ప్రతి రైతుకు 25 కేజీల బస్తా 975 కాగా రాయితి లో రైతుకు 195 రూపాయలకె ప్రభుత్వం సరఫరా చేస్తుందని వారు తెలిపారు. అదేవిదంగా మండలంలోని ఆర్.బి.కె ల ద్వారా నష్టపోయిన రైతులకు విత్తనాలు సరఫరా చేయడం జరుగుతుందని ఈ అవకాసాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు నన్నం ప్రిస్కిల్లా,వైసీపీ మండల కన్వినర్ ఒబ్బు వెంకటరత్నం,పునబాక ఎంపిటిసి కన్నలి కుమార్ స్వామి,నాయకులు లింగం నాయుడు,మురళి, అట్ల కృష్ణయ్య,విఆర్వో సుధాకర్, వి ఎ ఎ గంజి దినేష్ సచివాలయ సిబ్బంది వాలంటీర్స్ గ్రామంలోని రైతులు పాల్గొన్నారు.

## మండల స్థాయి క్విజ్ పోటీలు...



**సంగం. మేజర్ న్యూస్.**సంగం జడ్పీ హై స్కూల్ లో సీడ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్వర్యంలో ఆ సంస్థ ప్రతినిధి శ్రీలత విద్యార్థులకు మండల స్థాయి క్విజ్ పోటీలు బుధవారం నిర్వహించారు. ఈ పోటీలలో మండలంలోని పలు ఉన్నత పాఠశాల 8,9,10 తరగతుల విద్యార్థులు హాజరై క్విజ్ లో పాల్గొన్నారు. క్విజ్ పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు పార్టిసిపేట్ సర్టిఫికెట్ లను అందజేశారు.మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులు జిల్లా స్థాయిలో జరిగే క్విజ్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### కలికాలంలో కన్యాశుల్కం కేసు నమోదు

**పెళ్లకూరు మేజర్ న్యూస్ :**కలికాలంలో కన్యాశుల్కం ఇచ్చి బాల్య వివాహం చేసేందుకు యత్నం చేసిన వారిపై కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై కె శ్రీకాంత్ తెలిపారు.ఎస్సై తెలిపిన వివరాలు మేరకు మండలంలోని కానూరు రాజుపాలెం గ్రామనికి చెందిన ఓ మైనర్ బాలికకు తల్లితండ్రులు వివాహం చేస్తున్న సమయంలో సమాచారం అందుకున్న ఐసీడిఎస్ సూపర్ వైసర్ సాయిలక్ష్మి అంగన్వాడీ టీచర్ సుమతి గ్రామానికి వెళ్లి విచారణ చేపట్టగా బలవంతంగా చేస్తున్న బాల్య వివాహం వాస్తమని తెలడంతో బాలిక తల్లితండ్రుపై , అబ్బాయి పై, అబ్బాయి తల్లితండ్రులపై కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు.ఇలాంటి ఘటనలు మండలంలో ఎక్కడ చోటుచేసుకున్న చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.

### కావలి కాలువకు నీటిని విడుదల చేయాలి బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులుకంచర్ల.



**కావలి మేజర్ న్యూస్:**నెల్లూరు జిల్లా ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని భారతీయ జనతా పార్టీ బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు బుధవారం జిల్లా కలెక్టర్ కి రైతులతో కలిసి వినతి పత్రాన్ని అందించినరు. అనంతరం రైతులకు నీటిని విడుదల చేయాలని కోరారు. అనంతరం కంచర్ల మురళీకృష్ణ మాట్లాడుతూ, రైతే రాజు రాష్ట్రానికి రైతు వెన్నుముక వంటి వాడని వైసీపీ పాలనలో రైతులకు ఆత్మహత్యలే ఎక్కువయ్యాయని ఇప్పటికైనా ప్రభుత్వం కన్ను తెరిచి నష్టపోయిన రైతుల్ని ఆదుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### నేలటూరు లో తుఫాన్ బాధితులకు వస్తువులు పంపిణీ

ముత్తుకూరు డిసెంబర్ 13 (మేజర్ న్యూస్) ముత్తుకూరు మండలం నేలటూరు పంచాయతీలో నేలటూరు పాలెం లో నివసిస్తున్న కొన్ని కుటుంబాలు తుఫాన్ ప్రభావంతో సరిగా పనులు లేక ఇబ్బంది పడుతున్నారు. నేలటూరు సర్పంచ్ భక్తా ని కనకయ్య రైస్ కార్డు ఉన్న ప్రతి ఒక్క కుటుంబానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి సహకారంతో ముత్తుకూరు మండల వై ఎస్ ఆర్ సి పి కన్వీనర్ మెటా విష్ణువర్ధన్ రెడ్డి ఆదేశాలతో 25 కేజీల బియ్యం, కేజీ ఎర్రగడ్డ లు, కేజీ ఉల్లగడ్డలు, కేజీ పామ్ ఆయిల్ మరియు కేజీ కందిపప్పు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నేలటూరు పాలెం నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

### ప్రజల ముగింటికి పాలన జగన్ కే సాధ్యం



**ఉదయగిరి మేజర్ న్యూస్.** సచివాలయ, వలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రజల ముగింటికే పాలన తీసుకొచ్చిన ఘనత సీఎం జగనేకే సాధ్యమవుతుందన్నారు. బుధవారం మండలంలోని బండగానిపల్లి సచివాలయ పరిధి బిజ్జంపల్లి గ్రామంలో ఆంధ్రప్రదేశకు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు కల్లూరి రమణారెడ్డి మాట్లాడుతూ నవరత్నాలను ప్రవేశపెట్టి అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలను అం దిస్తున్నారన్నారు. అనంతరం సంక్షేమ పథకాల బోర్డు, పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి మల్లికార్జున పంచాయతీ కార్యదర్శి చినబాబు, నాయకులు రమణయ్య, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### పొదలకూరు సిఐ గా ఆర్ రాంబాబు..



**పొదలకూరు మేజర్ న్యూస్..**పొదలకూరు నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా ఆర్.రాంబాబు బుధవారం నియమితులయ్యారు. ఈయన ప్రకాశం జిల్లా నుండి బదిలీ పై ఇక్కడకు వచ్చారు. పొదలకూరు స్టేషన్ కు చాలా రోజుల నుండి రెగ్యులర్ సిఐ, ఎస్ఐ లు లేక ఇంచార్జీ లతో పాలన నడిపిస్తున్నారు. ఇప్పుడు రెగ్యులర్ సిఐ నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. పొదలకూరు ఇంచార్జీ ఎస్ఐ మస్తానయ్య, మనుబోలు ఎస్ఐ అజయ కుమార్ నూతన సిఐ ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూస్తానన్నారు. అలాగే ట్రాఫిక్, ఈవ్ టీజింజ్ పై ప్రత్యేక దృష్టి పెడతామన్నారు.

### గ్రామంలో ఊరేగిన అయ్యప్ప స్వామి.



**ముత్తుకూరు ,డిసెంబర్ 13 (మేజర్ న్యూస్)** మండలంలోని బ్రహ్మదేవం గ్రామంలో బుధవారం అయ్యప్ప స్వామి గ్రామంలో ఊరేగారు. అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవ సందర్భంగా ముందస్తుగా ఉదయాన్నే అయ్యప్ప స్వామి విగ్రహాన్ని గ్రామంలో ఊరేగించారు. ప్రత్యేక పుష్పాలం చేసి స్వామిని వీధి వీధిలో ఊరేగించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. శ్రీ ధర్మశాస్త్ర సేవా సమాజం ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. గ్రామస్తులు తమకు తోచిన కానుకలు స్వామికి సమర్పించి మొక్కులు తీర్చుకొని తీర్థ ప్రసాదం తీసుకున్నారు. అదేవిధంగా రాత్రి అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. కనుల పండుగ చేసిన ఈ కార్యక్రమానికి అయ్యప్ప భక్తులు భారీగా తరలివచ్చి పడిపూజ మహోత్సవంలో పాల్గొని జన్మధన్యం చేసుకున్నారు. విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ జరిగింది. దాతల సహకారంతో పడిపూజ మహోత్సవం నిర్వహించినట్లు భక్తులు తెలిపారు

# అక్కాచెల్లెళ్లంటూనే రోడ్డుపై నిలబెట్టారు...





**సీఎం జగన్ చేతిలో దగాపడ్డ అంగన్‌వాడీలు**

**అంగన్‌వాడీల నివరధిక సమ్మెకి మద్దతు తెలిపిన టీడీపీ మహిళా నాయకురాళ్లు**

**మాజీ మంత్రి పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు...సమ్మెకు సంఘీభావం**

**నెల్లూరు,మేజర్‌న్యూస్:**తమ న్యాయమైన కోర్కెలు తీర్చాలంటూ...నెల్లూరులో అంగన్వాడీలు రోడ్డెక్కారు. ఆంధ్రప్రదేశ్ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో... నగరంలోని పీడీ కార్యాలయం ఎదుట నిరసనకు దిగారు. మాజీ మంత్రి, నగర నియోజకవర్గ ఇన్‌చార్జి పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు... టీడీపీ మహిళా నాయకురాళ్లు అంగన్‌వాడీల సమ్మెకి మద్దతు పలికారు. అంగన్‌వాడీలతో పాటు...టీడీపీ మహిళా నాయకు రాళ్లు సమ్మెలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు హోరెత్తించారు. అనంతరం టీడీపీ మహిళ నేతలు ముప్పాళ్ల విజేతరెడ్డి, పనబాక భూలక్ష్మి, కప్పిర రేవతిలు మాట్లాడారు. జగన్మోహన్‌రెడ్డిని నమ్ముకున్నందుకు...ఈ రోజు అంగన్‌వాడీలందరూ రోడ్డు పాలయ్యారని మండిపడ్డారు. గతంలో అంగన్‌వాడీలకు అండగా నిలిచింది తెలుగుదేశం ప్రభుత్వమేనని గుర్తు చేశారు. పాదయాత్రలో అంగన్‌వాడీలకు హామీలన్నీ ఇచ్చేసి...అధికారంలోకి రాగానే...వాటన్నింటిని విస్మరించిన ఘనత జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఆరోపించారు. సాధారణ డిమాండ్లను పరిష్కరించలేని దుస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉండడం సిగ్గుచేటన్నారు. రాష్ట్ర ప్రజల్ని మోసం చేయడంతోపాటు...ప్రతీ వ్యవస్థన్ని నిర్వీర్యం చేస్తున్నాడని ముఖ్యమంత్రిపై ధ్వజమెత్తారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి... అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లన్నంటిని పరిష్కరించాలని...లేని పక్షంలో వారి సమ్మెకు టీడీపీ అండగా నిలిచి పెద్ద ఎత్తున పోరాటానికి పూనుకుంటామని హెచ్చరించారు.

# విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న జగనన్న



**ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి**

**హసనాపురంలో ఐటీఐ కళాశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే**

అనుమసముద్రంపేట మేజర్ న్యూస్ రాష్ట్రంలో విద్యార్థుల భవిష్యత్తు కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విద్యకు అత్యధిక ప్రాధాన్యత కల్పిస్తూ భావితరాల అభివృద్ధికి బాటలు వేస్తున్నారని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు బుధవారం ఏఎస్ పేట మండలం హసనాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన ఐటిఐ కళాశాలను ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డిచేతుల మీదుగా ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత పోటి ప్రపంచంలో పారిశ్రామిక నైపుణ్యాభివృద్ధి శిక్షణతో అత్యధిక ఉద్యోగ అవకాశాలు పొందవచ్చునని, ఒక ఇంజనీర్ కింద 16 మంది ఐటీఐ చదివిన వారు అవసరమవుతారని, తెలిపారు విద్యార్థులు నైపుణ్యాభివృద్ధి శిక్షణా కేంద్రాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత ఉద్యోగ అవకాశాలు పొందాలని తెలిపారు మండలంలోని హసనాపురంలో రూ.6.76కోట్లతో నిర్మించిన నూతన ఐటీఐ కళాశాల భవనాన్ని వర్క్ షెడ్లనుఆయన ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులతో కలసి లాంఛనంగా ప్రారంభించారు. ఐటీఐ కళాశాల ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డికి శాలువాలు కప్పి పూలమాలలతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు అలాగే ఆత్మకూరు నియోజకవర్గంలో ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా కళాశాలలు మూడు ఉన్నాయని, ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని ఐటీఐ కళాశాలలకు శాశ్వత భవనాలు ఉన్నాయని, ప్రస్తుతం ఏఎస్ పేట మండలం హసనాపురంలో శాశ్వత భవనంలో కళాశాలను ప్రారంభించడం ఆనందంగా ఉందని తెలిపారు. మండల కేంద్రమైన సంగంలో ఏడీఎఫ్ సౌజన్యంతో ప్రైవేట్ భాగస్వామ్యంతో ఐటీఐ కళాశాల నిర్మాణం జరుగుతుందని వివరించారు విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం రూ.లక్ష కోట్ల వరకు ఖర్చు చేస్తుందని, అమ్మఒడి, నాడు, నేడు, జగనన్న విద్యాదీవెన, విదేశి విద్య తదితర పథకాలను ప్రవేశపెట్టి అభివృద్ధి చేయడం జరిగిందని, అనంతరం ఐటీఐ, ఇంజనీరింగ్ విద్యపై దృష్టి సారించడం జరిగిందని అన్నారు తల్లిదండ్రులకు ఎలాంటి కష్టం లేకుండా ప్రభుత్వమే విద్య కోసం విద్యార్థులకు ఖర్చు చేస్తుందని తెలిపారు భవిష్యత్తులో ఐటీఐ చదివిన వారు చాలా అవసరమవుతారని, ఇప్పటి నుంచే విద్యార్థులు ఐటీఐ లాంటి కోర్సుల్లో చదివే విధంగా ప్రోత్సహించేలా ఆత్మకూరు నియోజకవర్గంలో మూడు ఐటీఐ కళాశాలలను ఏర్పాటు చేయడం జరిగిందని, హసనాపురంలో ఏర్పాటు చేసిన ఐటీఐ కళాశాల అన్ని వసతులతో ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు అలాగే విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి కోసం ఐటీ వారిని భాగస్వాములను చేసి కళాశాలలో నూతన పరికరాలతో వర్క్ షాప్ ను ఏర్పాటు చేసి వారికి మరింత ప్రోత్సాహం కలిగిస్తామని, ఇంకా ఈ ప్రాంతంలో విద్యార్థులకు ఇక్కడ ఉండే విధంగా హాస్టల్ సౌకర్యాలు ఏర్పాటు చేయనున్నామని తెలిపారుదూర ప్రాంతాల నుంచి విద్యార్థులు ఇక్కడకు వచ్చి విద్యాభ్యాసం చేసే విధంగా ప్రోత్సహిస్తామని, రాబోయే రోజుల్లో పారిశ్రామికాభివృద్ధి నైపుణ్యం కలిగిన విద్యార్థులు అవసరమనే విషయం గుర్తించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు అంతకు ముందు కళాశాల ఆవరణలో ఓ మొక్కను నాటి దానిని సంరక్షించే బాధ్యతను కళాశాల వారు తీసుకోవాలని, విద్యార్థులను మొక్కల పెంపకంపై ప్రోత్సహించాలని ఆయన సూచించారు అలాగే సోమశిల ఉత్తర ద్వారా రైతులకు మూడు టీఎంసీల నీటిని విడుదల చేయడం జరిగిందని పేర్కొన్నారు నీటిని పొదుపుగా వాడుకోవాలని రైతులకు సూచించారు ప్రతి ఎకరాకు నీటిని అందించి రైతులు నష్టపోకుండా చర్యలు చేపడతామని తెలిపారు అలాగే సంగం కలిగిరి రోడ్డు మరమత్తుల త్వరలో చేపడతామని తెలిపారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ పందిళ్ళపల్లి సుబ్బారెడ్డి జడ్పిటిసి సభ్యురాలు పందిళ్ళపల్లి రాజేశ్వరమ్మ ఎంపీపీ బి పద్మజా రెడ్డి రాజవోలు మాజీ సొసైటీ అధ్యక్షులు కాటంరెడ్డి నరసింహారెడ్డి రాజవోలు సొసైటీ అధ్యక్షులు కల్లూరు ప్రభాకర్ రెడ్డి జె సి ఎస్ మండలకన్వీనర్ పులిమి వెంకట రమేష్ రెడ్డి అంబవరపు కోటిరెడ్డి మండల కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ సందాని భాష సర్పంచ్ వెంకట కృష్ణయ్య వైఎస్ఆర్సిపి నాయకులు సూర శ్రీనివాసులు రెడ్డి తిప్పిరెడ్డి వెంకటేశ్వర్లు రెడ్డి కాటూరు జనార్దన్ రెడ్డి నేలపాటి శ్రీనివాసులు మాలాద్రి నాయుడు గూడ భాస్కర్ రెడ్డి శ్రీహరిషేక్ జిలాని భాష షేక్ జాకీర్ షేక్ షబ్బీర్ షేక్ షేరాజ్ అలీ రియాజ్ అహ్మద్ కృష్ణారెడ్డి రవీంద్రారెడ్డి తహసిల్దార్ పి లక్ష్మీ నరసింహ ఆర్ ఐ రవితేజ ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ షేక్ గౌస్ బాషా సూపర్డెంట్ పద్మావతి ట్రైనింగ్ ఆఫీసర్ గిరి డి టి ఓ రాజశేఖర్ కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

## బైరెడ్డి తో శ్రీకాంత్ రెడ్డి భేటీ



**నెల్లూరు, మేజర్ న్యూస్**దవైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి తో నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన విభాగ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి బుధవారం అమరావతిలో భేటీ అయ్యారు. రాష్ట్ర స్థాయి సమావేశాన్ని హాజరైన బైరెడ్డిని ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకంపై ప్రశ్నించిన వీపిఆర్



**నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్)**రాజ్యసభ సభ్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి బుధవారం పార్లమెంటులోని రాజ్యసభలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంపై పలు ప్రశ్నలు లేవనెత్తారు. గత ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నైపుణ్యం లేని కార్మికులకు సంవత్సరాల వారీగా ఎన్ని రోజులు పని కల్పించారు.?, గత ఐదేళ్లలో ఉపాధి హామీ పథకం కింద మహిళల భాగస్వా మ్యం వివరాలు తెలియజేయాలని కోరారు. అదే విధంగా ప్రభుత్వ ప్రయత్నాలు ఉన్నప్పటికీ ఉపాధి హామీ పథకంలో మహిళల భాగస్వామ్యం 40% కూడా దాటలేదనేది వాస్తవమేనా,? అలా అయితే అందుకు గల కారణాలు, ఉపాధి హామీ పథకంలో మహిళల భాగస్వామ్యాన్ని ఆంధ్రప్రదేశ్ లో ప్రోత్సహించడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు తెలియజేయాలని కోరారు. ఈ ప్రశ్నలకు కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి సాధ్వీ నిరంజన్ జ్యోతి లిఖితపూర్తకంగా సమాధానమిచ్చారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2018-19 సంవత్సరంలో 24.66 కోట్ల పని దినాలు, 2019-20లో 20.02 కోట్ల పనిదినాలు, 2020-21లో 25.94 కోట్ల పనిదినాలు, 2021-22లో 24.17 కోట్ల పని దినాలు కల్పించామన్నారు. ఇక 2022-23 సంవత్సరానికి గాను 23.96 కోట్ల పని దినాలు కల్పించినట్లు పేర్కొన్నారు.ఇక రాష్ట్రంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో మహిళల భాగస్వామ్య రేటు 40 శాతం కంటే అధికంగానే ఉందని కేంద్ర మంత్రి సాధ్వీ నిరంజన్ జ్యోతి వివరించారు. ఉపాధి హామీ పథకంలో మహిళల భాగస్వామ్యం 2018-19లో 59.90శాతం, 2019-20 సంవత్సరంలో 60.07శాతం, 2020-21లో 57.26శాతం, 2021-22లో 57.82 శాతంగా ఉందన్నారు. ఇక ప్రస్తుతం 2022-23లో 60.51శాతంగా నమోదైందని వివరించారు.